తెలంగాణ తెగువ చాకలి ఐలమ్మ

మడ్‌ఫోర్ట్ దోబీఘాట్ మైదానంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేశ్

మడ్‌ఫోర్ట్ దోబీఘాట్ మైదానంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్, సంఘం ప్రతినిధులు

బోయిన్‌పల్లి దోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, రజక సంఘం ప్రతినిధులు

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 10: రజకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి, ప్రజలను చైతన్యం చేసిన వీరనారిగా చాకలి ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మడ్‌ఫోర్ట్ దోబీఘాట్ మైదానంలో ఆమె విగ్రహానికి రజక సంఘం నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన నాయకురాలు ఐలమ్మ అని కొనియాడారు. మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె పోరాట పటిమ భావితరానికి ఆదర్శం అని, మహిళలందరూ ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. నివాళులర్పించిన వారిలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, నేతలు డి.శ్రీనివాస్, మధుకర్, కిషన్, సి.సంతోష్‌యాదవ్, బల్వంత్‌రెడ్డి, రజక సంఘం ప్రతినిధులు ఎల్లయ్య, శంకర్, కృష్ణ, బాల్‌రాజ్, గణేశ్, రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘననివాళి

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బౌద్ధనగర్‌లో ఘనంగా నివాళులర్పించారు. బౌద్ధనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తి నేటి తరం మహిళలు, యువతకు ఆదర్శమని అన్నారు. ఆమె చేసిన పోరాటంతో తెలంగాణ సాయుధ పోరాటానికి బీజాలు పడి పది లక్షల ఎకరాల భూపంపిణీకి నాందిగా నిలిచిందని గుర్తు చేశారు. అప్పటి పరిస్థితుల్లో బడుగు, బలహీన వర్గాల ఉద్యమకారుల చరిత్రలు లిఖించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు శంకర్, బాలయ్య, కృష్ణ, దత్తు, నేతి సత్యనారాయణ, అజయ్‌నాయుడు, శ్యామ్‌కుమార్, సతీశ్‌రాజ, ఓములు, సురేశ్, పంపర యాదగిరి, సుబ్బారావు, సత్యనారాయణ, లక్ష్మణ్, బట్టల శ్రీను, విశ్వనాథ్, వెంకటేశ్, పంపరి బాబురావు, సారథి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

బొల్లారం, సెప్టెంబర్ 10: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐల్లమ్మ పోరాట స్ఫూర్తి భావితరానికి ఆదర్శమని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లి రజక అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి దోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రమేశ్, బాబు, రాజు, వీరకుమార్, కృష్ణ, కిషోర్ సత్యనారాయణ, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీఏ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ పరిధిలోని బీసీఏ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ పరిధిలోని ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 19లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 26 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

వివిధ కోర్సుల ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ కోర్సుల సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ కోర్సుల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంగ్లిష్ టీచింగ్'పై వర్క్‌షాప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ (ఈఎల్‌టీసీ)లో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంగ్లిష్ టీచింగ్'పై వర్క్‌షాప్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యేందుకు ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లిష్ బోధిస్తున్న ఉపాధ్యాయులు అర్హులని చెప్పారు. ఈనెల 23 నుంచి ఆరు రోజుల పాటు రోజూ రెండు గంటలు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లిష్ బోధనలో వస్తున్న అధునాతన సాంకేతికతను ఉపాధ్యాయులకు అందించేందుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇతర వివరాలకు 99635 28516, 99496 20779, 93930 59033 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

టీజీ సెట్ పరీక్షలు ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: తెలంగాణ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్-2024 పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు పరీక్షలు జరుగనున్నాయి. ప్రశ్నాపత్రం సెట్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ విడుదల చేశారు. పరీక్షలకు 33,764 మంది దరఖాస్తు చేసుకున్నారని సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనగేశ్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెదడు వాపు నివారణ టీకాలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10: చిన్నారుల్లో మెదడు వాపు వ్యాధి రాకుండా జపనీస్ ఎన్సెఫలిటీస్ (జేఈ) వ్యాక్సిన్‌ను తీసుకోవాలని సీతాఫల్‌మండి కుట్టి వెళ్లోడి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సక్కుబాయి కోరారు. వారాసిగూడ సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం టీకాలు ఇచ్చారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు టీకాలు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నర్సు ప్రసన్నలక్ష్మి, ఆశా కార్యకర్త సుమలత, టీచర్లు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ సెప్టెంబర్ 10: ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. బేగంపేట్ ఓల్డ్ కస్టమ్స్ బస్తీకి చెందిన అబ్దుల్ జలీల్ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అబ్దుల్ ఖలీల్‌కు మంజూరైన రూ.31 వేల చెక్కును అందజేశారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతి తీరనిలోటు

బోయిగూడలో డొమినిక్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 10: బీఆర్ఎస్ నాయకుడు డొమినిక్ ఆంథోని మంగళవారం గుండెపోటుతో మృతి చెంచారు. విషయం తెలుసుకున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బోయిగూడలోని ఆంథోని నివాసానికి వచ్చి డొమినిక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళిలర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు డొమినిక్ ఆంథోని మృతి తీరనిలోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, ఎస్.రాజేందర్, లక్ష్మిపతి, ప్రేమ్‌కుమార్, లంక రాజు, సత్యం, లక్ష్మణ్‌రావు, థామస్ ఉన్నారు.

అడ్డగుట్ట/అమీర్‌పేట్, సెప్టెంబర్ 10: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను అడ్డగుట్ట కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఆయనను శాలువాతో ఘనంగా సత్కారించారు. సీనియర్ నాయకులు దాడిగా సందీప్‌రాజ్, గంటా రాజుసాగర్, కృష్ణారావు, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను డాక్టర్ రవీందర్‌గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, కమల్‌రాజ్, రమేశ్‌తో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అధికారులను కలిసిన కార్పొరేటర్

ముషీరాబాద్ తహసీల్దార్‌కు సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10: సీతాఫల్‌మండి డివిజన్‌లో పెండింగ్ పనులును పరిష్కరించాలని కార్పొరేటర్ హేమ కోరారు. మంగళవారం కార్పొరేటర్ హేమ ముషీరాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రానా ప్రతాప్‌సింగ్‌ను కలిశారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని కొన్ని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అవుతున్నాయని వాటిని గుర్తించి కాపాడాలని తహసీల్దార్‌కు లేఖను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో కొంత భాగాన్ని అక్రమంగా ఆక్రమణదారులు ఆక్రమిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. సమస్యపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరినట్లు ఆమె తెలిపారు.

సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో ఉన్న కలుషిత జలాల సరఫరాను అరికట్టాలని జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌ను కార్పొరేటర్ కలిసి సమస్యలు వివరించారు. నీటి సరఫరా, మురుగు సమస్య, ఓవర్ ఫ్లో నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు కోటి అంచనా వేసిన మ్యాన్‌హోల్ నిర్వహణ పనుల ప్రతిపాదన చేపట్టనున్నట్టు చెప్పారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు



బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 10: తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన జి.నిరంజన్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లం రమేశ్, పాండుగౌడ్, శ్రీనివాస్, మహేశ్, సునీల్, సాయి, లక్ష్మణ్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై ఆటోడ్రైవర్లకు అవగాహన

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఆటోడ్రైవర్లందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చిలకలగూడ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు సూచించారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పద్మారావునగర్‌లో ఆటోడ్రైవర్లకు అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు కచ్చితంగా ఖాకీ చొక్కా వేసుకుని ఆటో నడిపించాలని అన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని చెప్పారు. రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేయకూడదని, అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపకూడదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్సై మహేంద్రమని పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి మృతి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 10: రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన ధీరజ్‌కుమార్ (30). 15 రోజుల క్రితం తన తమ్ముడు అంకిత్‌కుమార్‌తో కలిసి కొంపల్లి వద్ద లేబర్ పని కోసం వచ్చాడు. ఇటీవల ధీరజ్‌కుమార్ అనారోగ్యం కారణం వల్లన తన తమ్ముడు అభినందన్‌కుమార్‌కు ఫోన్ చేసి రప్పించారు. సొంతూరుకు వెళ్లేందుకు ఇద్దరు కలిసి మంగళవారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. వీరిద్దరిని రైలు ఎక్కించడానికి అంకిత్‌కుమార్, సంతోష్ కుమార్ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. కాగా కాజీపేట వైపు కదులుతున్న రైలు ఎక్కే క్రమంలో ధీరజ్‌కుమార్ ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్-సీతాఫల్‌మం డీబీ క్యాబిన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు రైలు కింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వయసు సుమారు 50-55 ఏండ్లు ఉంటాయని పోలీసులు వెల్లడించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అడ్డగుట్ట, సెప్టెంబర్ 10: గుర్తుతెలియని మృతదేహం మెట్టుగూడ మెట్రో స్టేషన్‌లో లభ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ జ్ఞానేశ్వర్ కథనం ప్రకారం ఈనెల 7 ఉదయం 50 నుంచచి 55 ఏండ్ల వయస్సు గల వ్యక్తి మెట్రో స్టేషన్ సమీపంలో అపస్మాపకస్థితిలో పడి ఉండడాన్ని సెక్యూరిటీ గార్డు శ్రీనివాస్ గమనించాడు. దీంతో వెంటనే విషయాన్ని స్టేషన్ కంట్రోలర్ సంతోష్‌కు తెలియజేశారు. సదరు సమాచారాన్ని స్టేషన్ కంట్రోలర్ సంతోష్ చిలకలగూడ పోలీసులకు తెలియజేశాడు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సదరు వ్యక్తి మరణించినట్లు గుర్తించారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మట్టి విగ్రహాల ఏర్పాటు స్ఫూర్తిదాయకం

మూషిక వాహనుడికి ప్రముఖుల పూజలు

మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో గణనాథుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీగణేశ్, తదితరులు



పానుగంటి రమేశ్‌కుమార్‌కు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న తహసీల్దార్ పి.పద్మసుందరి

అమీర్‌పేట్, సెప్టెంబర్ 10: పర్యావరణ పరిరక్షణలో తమ వంతు భాగస్వామ్యంగా మట్టి గణపతుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న ఆయా కాలనీ సంఘాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అమీర్‌పేట్ తహసీల్దార్ పి.పద్మసుందరి పేర్కొన్నారు. రాయల సేవా సమితి ఎస్ఆర్‌నగర్ అధ్యక్షుడు ఆర్సీ కుమార్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పుతున్నారు. దీంతో కాలనీ అసోసియేషన్లను సమితి గుర్తించి సత్కరించింది. మంగళవారం అమీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని సంకటహర గణేశ్ సమితి నిర్వాహకులు పానుగంటి రమేశ్‌కుమార్‌ను ఆర్సీ కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఎస్ఆర్‌నగర్ పరిధిలో కొన్నేండ్లుగా 5 కంటే ఎక్కువ ఫీట్ల మట్టి గణపతి విగ్రహాలను నెలకొల్పుతున్న వారిని గుర్తించి రాయల సేవా సమితి తరపున సత్కరించడం జరుగుతోందన్నారు.

తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద అన్నప్రసాద వితరణను ప్రారంభిస్తున్న సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నాయకుడు వెల్లాల రామ్మోహన్. - అమీర్‌పేట్

లాల్‌బజార్ మార్కెట్‌లో రాయల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడు

విఘ్నేశ్వరుడికి పూజలు

బొల్లారం, సెప్టెంబర్ 10: న్యూబోయిన్‌పల్లి విద్యాగణపతి ఆలయ ఆవరణలో రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు పూజలు నిర్వహించారు.

కంటోన్మెంట్‌లో రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్వతీ తనయుడి పూజల్లో మీసాల ఎల్లేశ్, సభ్యులు

సీతాఫల్‌మండిలో కుమార్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు గరిగపోగుల శేఖర్, రవి - సికింద్రాబాద్

అన్నానగర్‌లో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నేత దేవులపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు చేస్తున్న మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, తదితరులు

న్యూ బోయిన్‌పల్లి విద్యాగణపతి ఆలయ ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకొని పూజలు చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా శ్రీ ధీరజ్ కుమార్ ఖేతన్ C/o. శ్రీ సలాసర్ బజాజ్ అగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, 1-8-303/27, ఖేతన్ టవర్స్, 1వ అంతస్తు, పీజీ రోడ్, సింధి కాలనీ, లక్ష్మీ విలాస్ బ్యాంక్ బిల్డింగ్, సికింద్రాబాద్, హైదరాబాద్ సబ్‌జిల్లా తెలంగాణ రాష్ట్రం వారు బావు బాగ్ కాలనీ, పెండెఫూస్ రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్ద గల గ్రౌండ్ ఫ్లోర్‌లో 650 చ.అ. విస్తీర్ణం, మొదటి అంతస్తులో 1470 చ.అ. విస్తీర్ణం, రెండవ అంతస్తులో 1470 చ.అ. విస్తీర్ణం మరియు మూడవ అంతస్తులో 1470 చ.గజాలు విస్తీర్ణంలో, ముల్లి తూర్పు పోర్షన్‌లో నిర్మించబడిన ఏరియాతో సహా 216 చ.గజాలలో 193 చ.గజాలు (వాస్తవ ఏరియా 191 చ.గజాలు) విస్తీర్ణం, PTI Nos. 1180113072, 1180111784, 1180111944 మరియు 1180111785), ఫ్లాట్ నెం.53 (పాత నెం.60/ఎ)పై మున్సిపల్ నెం.1-8-32/60/ఎ (పాత నెం.1-8-31 నుండి 41 మరియు 131 నుండి 141) కలిగిన ఇల్లు యావత్తును అసలు యజమాని మరియు స్వాధీనదారు, మరియు అతను సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.86/1980, తేదీ: 21.08.1980 మరియు AGPA డాక్యుమెంట్ నెం.640/2009, తేదీ: 13.05.2009 గల పైన తెలిపిన ఆస్తి యొక్క ముందస్తు సేల్ డీడ్ మరియు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పోగొట్టుకున్నారు. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో 7 రోజులోగా దిగువ సంతకందారును సంప్రదించండి మరియు దిగువ సంతకందారుకు అప్పగించగలరు. ఎవరైనా వ్యక్తి/ వ్యక్తులకు, బ్యాంకులకు/ ఆర్థిక సంస్థలకు ఏదేని అభ్యంతరం, క్లెయిం, హక్కు, ప్రయోజనం, వివాదం కలిగి ఉన్నచో అతను/ఆమె/ వారు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా అతని/ ఆమె/ వారి అభ్యంతరం, క్లెయిం, హక్కు, టైటిల్, ప్రయోజనం, వివాదాల వివరాలను దృవీకరించడానికి డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును, లేనిచో ఎలాంటి అభ్యంతరాలు/ క్లెయిలు/ వివాదాలు లేవని భావించబడును మరియు ఆతరువాత ఎలాంటి క్లెయింలు మరియు వివాదాలు అనుమతించబడవు.

సం/- **ప్రసాద రావు అప్కారి**, అడ్వొకేట్
ఫ్లాట్ నె.103, కృష్ణ రెడ